విలేఖర్లు కావలెను
జ్యోతి ప్రభంజనం దినపత్రికలో పనిచేయుటకు
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లో జిల్లాలకు
బ్యూరోలు, స్టాఫ్ రిపోర్టర్లు, ఆర్ సి
ఇన్చార్జులు, మండల రిపోర్టర్లు కావలెను.
సంప్రదించ వలసిన నెంబర్:
7095999737,9908103501



PRGI NO:TGTEL/26/A6501

# జ్యోతి ప్రభంజనం

తెలుగు దిన పత్రిక

సంపుటి :01 సంచిక:06 ఎడిటర్: రాపోలు లింగస్వామి 30-08 -2026 ఆదివారం

Printed/:Rangareddy , Published By: Hyderabad , Nalgonda, Rangareddy, Mahaboobabad, Medak,worangal,Nizamabad, Adilabad,Karimnagar,Kammam, పేజీలు:4 వెల: 2-00


# తెలంగాణలో టెట్ ఎగ్జామ్..

తెలంగాణలో ఇన్-సర్వీస్ ఉపాధ్యాయుల బోధనా అర్హత కోసం నిర్వహించే ఉపాధ్యాయ అర్హత పరీక్ష (టెట్) షెడ్యూల్‌ను పాఠశాల విద్యాశాఖ విడుదల చేసింది. 2026 విద్యా సంవత్సరానికిగాను సెప్టెంబర్ 8, 9 తేదీల్లో ఈ పరీక్షలను ఆన్‌లైన్ విధానంలో నిర్వహించనున్నట్లు ప్రకటించింది. ఈ ప్రత్యేక టెట్ పరీక్షలకు రాష్ట్రవ్యాప్తంగా మొత్తం 24,983 మంది అభ్యర్థులు హాజరుకానున్నారు. పరీక్షలను ప్రతిరోజూ మూడు షిఫ్టుల్లో నిర్వహిస్తారు. ఇందులో భాగంగా ఉదయం 9:00 గంటల నుంచి 11:30వరకు, మధ్యాహ్నం 2:00 గంటల నుంచి 4:30 వరకు వివిధ సెషన్లలో పరీక్షలు జరుగుతా యి. సెప్టెంబర్ 8న పేపర్-1, పేపర్-2 (తెలుగు, ఇంగ్లీష్ మీడియం) పరీక్షలు నిర్వహిస్తారు. సెప్టెంబర్ 9న మిగిలిన మాధ్యమాలకు సంబంధించిన పేపర్-2 పరీక్షలు నిర్వహించనున్నట్లు అధికారులు వెల్లడించారు. ప్రభుత్వ, సంబంధిత పాఠశాలల్లో పనిచేస్తూ.. ఇప్పటికీ నిర్దేశిత అర్హత ప్రమాణాలను సాధించని ఉపాధ్యాయుల కోసమే ఈ ప్రత్యేక టెట్‌ను నిర్వహిస్తున్నారు.



# ఎమ్మెల్సీ మిర్జా రహ్మత్ బేగ్‌కు అధిష్టానం బిగ్ షాక్..

హైదరాబాద్: నగరంలోని ఎంఐఎంఎమ్మెల్సీ మిర్జా రహ్మత్ బేగ్‌కు పార్టీ అధిష్టానం షాక్ ఇచ్చింది. ఆయనను పార్టీ నుంచి బహిష్కరిస్తూ ఎంఐఎంకీలక నిర్ణయం తీసుకుంది. తక్షణమే పార్టీని వీడాలని ఆదేశించిన అధిష్టానం.. ఎమ్మెల్సీ పదవికి కూడా వెంటనే రాజీనామాచేయాలని సూచించింది. తన రాజీనామా లేఖను మండలి చైర్మన్‌కు పంపాలనిస్పష్టం చేసింది. ఓ మహిళ ఇంట్లోకి మారువేషంలో వెళ్లిన వ్యవహారానికి సంబంధించి రహ్మత్ బేగ్‌పై పార్టీ అధిష్టానం సీరియస్‌గా ఉన్నట్లు తెలుస్తోంది. ఈ ఘటనపై వివరణలు, పరిణామాలను పరిశీలించిన అనంతరం పార్టీ క్రమశిక్షణ చర్యలకు దిగినట్లు సమాచారం. ఇక పార్టీ ఆదేశాలపై మిర్జారహ్మత్ బేగ్ స్పందించారు. తాను ఎమ్మెల్సీ పదవికి రాజీనామా చేయబోనని స్పష్టం చేశారు. పార్టీ నుంచి బహిష్కరించినప్పటికీ ఎమ్మెల్సీ పదవికి రాజీనామా చేసే ప్రసక్తే లేదని ఆయన తేల్చి చెప్పినట్లు సమాచారం. మరోవైపు పార్టీ అధిష్టానం మాత్రం పదవికి రాజీనామా చేయాలని స్పష్టమైన ఆదేశాలు జారీ చేసింది. దీంతో రహ్మత్ బేగ్ వ్యవహారంఎంఐఎంలో మరింత చర్చనీయాంశంగా మారింది. పార్టీ నిర్ణయం,ఎమ్మెల్సీగా రహ్మత్ బేగ్ తీసుకోబోయే తదుపరి అడుగుపై రాజకీయ వర్గాల్లో ఆసక్తి నెలకొంది.




# హైకోర్టు ఆదేశాలు ఉల్లంఘన.. మమతా బెనర్జీపై కేసు నమోదు

కోల్‌కతా: పశ్చిమ బెంగాల్ మాజీ ముఖ్యమంత్రి మమతా బెనర్జీపై కోల్‌కతా పోలీసులు కేసు నమోదు చేశారు. శుక్రవారం (ఆగస్టు 28) జరిగిన తృణమూల్ ఛత్ర పరిషత్ ఆవిర్భావ దినోత్సవ కార్యక్రమంలో హైకోర్టు ఆదేశాలను ఉల్లంఘించినందుకు మమతాతో పాటు టిఎంసి సమావేశ నిర్వాహకులపై హేస్టింగ్స్ పోలీస్ స్టేషన్‌లో ఎఫ్ఐఆర్ నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు. "కోర్టు ఆదేశాలను ఉల్లంఘించినట్లు ఆరోపిస్తూఈఎఫ్ఐఆర్ నమోదు చేయడం జరిగిందని... ఈ ఉల్లంఘనకు పాల్పడినవారందరి పాత్రను దర్యాప్తు సమయంలో పరిశీలిస్తాము' అని పేర్కొన్నారు. కాగా, అంతకుముందు శుక్రవారం, కోల్‌కతాలోనికామాక్ స్ట్రీట్ లోని పార్టీకి చెందిన 'అనధికార' బిల్ బోర్డు విషయంలో చర్యలు తీసుకుంటున్న పోలీసులపై దాడి చేసి, వారి విధులకు ఆటంకం కలిగించినందుకు టిఎంసి నాయకులు అభిషేక్ బెనర్జీ, డెరెక్ ఓ'బ్రియన్, ఇతరులపై పోలీసులు కేసు నమోదు చేశారు.



# గొడ్డళ్లతో నరుక్కుని ఇద్దరు దుర్మరణం..!




సూర్యాపేట జిల్లాలో ఓ చిన్న వివాదం పెద్దదిగా మారి ఇద్దరి ప్రాణాలను బలి తీసుకున్నది. మేళ్లచెరువు మండలం ఎర్రగడ్డతండాలో ఇంటి పక్కన ఉన్న వేపచెట్టు విషయమై రెండు వర్గాల మధ్య చిచ్చు రేగింది. దారుణమైన రక్తపాతానికి దారితీసింది. మాటామాటా పెరిగి తీవ్ర ఆగ్రహంతో ఊగిపోయిన ఇరువర్గాలు విచక్షణ కోల్పోయి ఏకంగా గొడ్డళ్లతో పరస్పరందాడులకుతెగబడటం స్థానికంగాతీవ్రకలకలం రేపింది. ఈ దాడిలో ఒకరిపై ఒకరు వేసుకున్న గొడ్డలి వేట్లకు ఇద్దరు వ్యక్తులు రక్తపు మడుగులో కుప్పకూలి అక్కడికక్కడే ప్రాణాలు వదిలారు. ఆ ఇద్దరు వ్యక్తులు ఘర్షణ ను అడ్డుకునేందుకు రంగంలోకి దిగిన మేళ్లచెరువు ఎస్ఐ నవీన్‌కు మార్కు సైతం తీవ్ర గాయాలయ్యా యి. ఓచిన్న చెట్టు వివాదంఇద్దరి ప్రా ణాలు తీయడంతోపాటు పోలీసులకే గాయాలయ్యే స్థాయికి వెళ్లడంతో ఎర్రగడ్డతండాలో ప్రస్తుతం తీవ్రఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. అవాంఛనీయఘటనలుజరగకుండాపోలీ సులు భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు.

# ఓట్ల తొలగింపుపై సీఎం రేవంత్ రెడ్డి ఆందోళన..

హైదరాబాద్, ఆగస్టు 29: : తెలంగాణలో స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ ప్రక్రియపై ప్రధాన ఎన్నికల కమిషనర్(సీఈసీ) జ్ఞానేశ్ కుమార్‌కు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి లేఖ రాశారు. ఓటర్ల జాబితా సవరణలో భాగంగా పెద్ద సంఖ్యలో ఓట్ల తొలగింపుపై సీఎం ఆందోళన వ్యక్తం చేశారు. దాదాపు 92.86 లక్షల ఓట్ల తొలగింపుకు సంబంధించిన సమగ్ర పరిశీలన అవసరమని ఎన్నికల సంఘం దృష్టికి తీసుకెళ్లారు. ప్రక్రియలో భాగంగా ఓటర్ల నుంచి క్లెయిమ్స్, అభ్యంతరాలు స్వీకరించేందుకు ప్రస్తుతం ఉన్న గడువు సరిపోదని పేర్కొన్నారు. గడువును మరో నాలుగు వారాల పాటు పొడిగించాలని కోరారు. వలస కూలీలు, రోజువారీ కూలీలు.. తమ ఓటు హక్కు వివరాలను పరిశీలించుకునేందుకు, అవసరమైన పత్రాలను సమర్పించేందుకు అదనపు సమయం ఇవ్వాలని ముఖ్య మంత్రి విజ్ఞప్తి చేశారు. హైదరాబాద్, మేడ్చల్-మల్కాజ్‌గిరి, రంగారెడ్డి జిల్లాల్లో అధిక సంఖ్యలో ఓటర్లు ఉన్నందున అదనపు సిబ్బంది అవసరమని సూచించారు. ఈ మూడు ప్రాంతాల్లో అదనపు ఎలక్టోరల్ రిజిస్ట్రేషన్ ఆఫీసర్లను నియమించాలని కోరారు. ప్రక్రియను వికేంద్రీకరించాలని సీఈసీకి రాసిన లేఖలో రేవంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు.




# సీఎం రేవంత్ రెడ్డి అసభ్య పదజాలంపై ఎథిక్స్ కమిటీ చర్చించాలి

హైదరాబాద్ : ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వాడుతున్న అసభ్య పదజాలంపై ఎథిక్స్ కమిటీలో కూడా చర్చించాలని మాజీ మంత్రి, ఎథిక్స్ అసెంబ్లీ కమిటీ సభ్యు డు వేముల ప్రశాంత్ రెడ్డి డిమా ండ్ చేశారు. శనివారం అసెంబ్లీ వద్ద విలేఖరులతో నిర్వహించిన చిట్ చాట్‌లో మాట్లాడారు. ఎథిక్స్ కమిటీ సమావేశంలో బీఆర్ఎస్ వాదనను బలంగా వినిపించా మని వెల్లడించారు. పాడి కౌశిక్ రెడ్డి వ్యాఖ్యలపై వివాదంజరిగిన రోజు 23మంది కాంగ్రెస్ ఎమ్మెల్యేలతో అసెంబ్లీలో మాట్లాడించారు. అది మూడ్ ఆఫ్‌దిహౌజ్ ఎలా అవుతుందని ప్రశ్నించారు. కేవలం కాంగ్రెస్ సభ్యుల మాటల ఆధారంగా పాడి కౌశిక్ రెడ్డి అంశాన్ని ఎథిక్స్ కమిటీ మీటింగ్ ఎజెండాగా చేర్చారని దుయ్యబట్టారు. సీఎం రేవంత్ రెడ్డి అసభ్య పదజాలం పై ఎథిక్స్ కమిటీ చర్చించాలని అసెంబ్లీ చైర్మన్‌ను కోరామని తెలిపారు. రేవంత్ రెడ్డి ,పొన్నం ప్రభాకర్ ,దానం నాగేందర్ ,వీర్లపల్లి శంకర్ , మందుల శామ్యూల్స్ సభలో అనుచితంగా మాట్లాడటం , ప్రవర్తించడంపై ఎథిక్స్ కమిటీకి రాత పూర్వకంగా పిర్యాదు చేశామని, వారు మాట్లాడిన వీడియోలు ఆధారంగా సమర్పించామని వివరించారు. తమ విజ్ఞప్తి పై నిర్ణయం తీసుకుంటామని చైర్మన్ హామీ ఇచ్చారని పేర్కొన్నారు. కౌశిక్ రెడ్డికిసమాధానం చెప్పుకునే అవకాశం ఇవ్వాలని కోరామని తెలిపారు. బీజేపీ ,బీఆర్ఎస్‌లు సహకరించుకుంటున్నాయన్న ఎథిక్స్ కమిటీ కాంగ్రెస్ సభ్యుడి ఆరోపణలో నిజం లేదని కొట్టిపారేశారు. కౌన్సిల్ చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి గత ప్రభుత్వ అన్ని పథకాలు కొనసాగుతున్నాయనడంలో నిజంలేదని స్పష్టం చేశారు. రైతుబీమాకు ప్రీమియం కట్టకపోవడంతో దానిని నిలిపివేశారని ఆరోపించారు.



# నేడు నీట్ పీజీ పరీక్ష.. హైదరాబాద్‌లో ఎంబీబీఎస్ విద్యార్థిని ఆత్మహత్య

హైదరాబాద్, ఆగస్టు 29: నగరంలోని ఆర్టీసీ క్రాస్ రోడ్స్ లో విషాదం నెలకొంది. నీట్ పీజీ అభ్యర్థిని ఆత్మహత్య తీవ్ర కలకలం రేపుతోంది. ఆర్టీసీ క్రాస్ రోడ్స్‌లోని అపరాజిత హాస్టల్‌లో ఉంటూ నీట్ పీజీకి ప్రిపేర్ అవుతున్న యువతి విషం తాగి బలవన్మరణానికి పాల్పడింది. ఆదివారం నీట్ పీజీ పరీక్ష అనగా.. మనస్తా పంతో కర్నూలుకు చెందిన ఎంబీబీఎస్ విద్యార్థిని యశ్విత ప్రాణాలు తీసుకుంది. గత ఆరు నెలలుగా యువతి హైదరాబాద్‌లో ఉంటూ 'నీట్ పీజీ' పరీక్షకు ప్రిపేర్ అవుతోంది. మృతురాలు కర్నూలుకు చెందిన ప్రముఖ వ్యాపారి రామ్మోహన్ రెడ్డి ఏకైక కుమార్తె. సమాచారం అందిన వెంటనే పోలీసులు అక్క డకు చేరుకుని మృతదేహాన్ని స్వాధీనంచేసుకుని పోస్టుమా ర్టం నిమిత్తం ప్రభుత్వాస్పత్రికి తరలించారు. విద్యార్థిని మృతిపై కుటుంబ సభ్యులకు సమాచారం అందించారు. ఒక్కగానొక్క కూతురు మృతితో తల్లిదండ్రులు శోకసంద్రంలో మునిగిపోయారు. ఈ ఘటనపైపోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. పరీక్షల మానసిక ఒత్తిడే యువతి ఆత్మహత్యకు కారణమని పోలీసులు అనుమానిస్తున్నారు.




# హైదరాబాద్‌లో గంజాయి చాక్లెట్ల కలకలం..

హైదరాబాద్, నగరంలోని శామీర్‌పేట్‌లో భారీగా గంజాయిచాక్లెట్లు పట్టుపడటం కలకలం రేపింది. యువత, చిన్నారులే లక్ష్యంగా గంజాయివిక్రయిస్తున్న ఓ వ్యక్తిని పోలీసులు అరెస్ట్ చేశారు. నిందితుడి వద్ద నుంచి భారీఎత్తున గంజాయి చాక్లెట్లను స్వాధీనం చేసుకున్నారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం. బిహార్‌కుచెందిన బైద్‌నాథ్,అతడిభార్య పూజారి కొంతకాలం గా శామీర్‌పేట్‌లోనివసిస్తున్నారు. వారుఓ పాన్‌షాప్‌పెట్టుకుని జీవనం కొనసాగిస్తున్నారు. అయితే,అక్రమ మార్గంలో డబ్బు సంపాదించడానికి అలవాటుపడిన వారు. గంజాయిని చాక్లెట్ల రూపంలో అమ్ముతున్నారు. పాన్‌షాప్ ముసుగులో గంజాయి విక్రయిస్తున్నట్లు సమాచారంఅందుకున్న పోలీసులు. సదరు షాప్‌పై దాడి చేశారు. బైద్‌నాథ్‌ను అరెస్ట్ చేసి 25 కేజీల బరువున్న 5,298 గంజాయి చాక్లెట్ ప్యాకెట్లను స్వాధీనం చేసుకున్నారు. పరారీలో ఉన్న అతడి భార్య కోసంగాలిస్తున్నట్టు చెప్పారు. ఈ సంఘటనతో అప్రమత్తమైనపోలీసులు పాఠశాలలు,కాలేజీల వద్ద నిఘాపెంచారు. తల్లిదండ్రులు తమ పిల్లలు కొనుగోలు చేసే ఆహార పదార్థాల పట్ల జాగ్రత్త వహించాలని సూచించారు.



# సంపాదకీయం

## ఉద్యోగుల ఆగ్రహం.. ఈసారి అమీతుమీ!

ఎన్నికల మ్యానిఫెస్టోలో ఉద్యోగులు, ఉపాధ్యాయుల సమస్యలను ఆరు నెలల్లో పరిష్కరిస్తామని ఇచ్చిన హామీని విశ్వసించి, కాంగ్రెస్ అధికారంలోకి రావడానికి కృషి చేశారనేది బహిరంగ రహస్యం. కానీ ప్రభుత్వం ఏర్పడి 32 నెలలు గడిచినా ఉద్యోగులకు ఇచ్చిన ప్రధాన హామీల్లో ఒక్కటి కూడాపూర్తిస్థాయిలో పరిష్కారం కాలేదన్న భావన ఉద్యోగుల్లో బలంగా నాటుకుపోయింది. ఉద్యోగ సంఘాల జేఏసీలు అనేక సందర్భాల్లో ముఖ్యమంత్రి మొదలుకొని మంత్రుల వరకు తమ సమస్యలను తీసుకెళ్లి పరిష్కరించాలని విజ్ఞప్తి చేశాయి. ప్రభుత్వం ఇచ్చిన హామీలను విశ్వసించి గతంలో ప్రకటించిన ఆందోళనకార్యక్రమాలను సైతం విరమించుకొని ఉద్యోగులు దాదాపు రెండేండ్లు ఓపికగా ఎదురుచూశారు. కానీ సమస్యలు పరిష్కారం కాకపోవడంతో ఇప్పుడు తీవ్ర అసంతృప్తి నెలకొని ఆందోళన వ్యక్తమవుతున్నది. క్షేత్రస్థాయిలో ఉద్యోగుల నుంచి వస్తున్న ఒత్తిడితో ఉద్యోగ సంఘాల జేఏసీలుకూడా ఉద్యమ కార్యాచరణ ప్రకటించాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఈనెల 27నరాష్ట్రవ్యాప్తంగా జిల్లా కేంద్రాల్లో నిర్వహించిన నిరసన కార్యక్రమాలకు పెద్ద సంఖ్యలో ఉద్యోగులు హాజరుకావడం, సెప్టెంబర్ 10న చలో హైదరాబాద్‌కు పిలుపునివ్వడం ప్రభుత్వంపట్ల ఉద్యోగుల్లో పెరుగుతున్న అసంతృప్తికి నిదర్శనం. ఇది కేవలం ఉద్యోగ సంఘాల ఉద్యమం కాదు. ఎన్నికల సమయంలోకాంగ్రెస్ ఇచ్చిన హామీలనే అమలు చేయాలని కోరుతున్నారు. ఉద్యోగుల ప్రధాన డిమాండ్లలో మొదటిది పీఆర్సీ అమలు. జూలై 1, 2023 నుంచి మూడో పీఆర్సీ అమలు కావాల్సి ఉన్నది. బీఆర్ఎస్ సర్కార్ పీఆర్సీ కమిటీని ఏర్పాటు చేసి 5 శాతం మధ్యంతర భృతి ప్రకటించింది. కమిటీ ఏర్పాటై దాదాపు మూడేండ్లు గడుస్తున్నా నివేదిక ఎప్పుడు వస్తుందో, పీఆర్సీ ఎప్పుడు అమలు చేస్తారో ఉద్యోగులకు స్పష్టత లేదు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత రెండు పీఆర్సీలనుఅమలు చేసి ఉద్యోగుల వేతనాలను గణనీయంగాపెంచిన పరిస్థితి ఉన్నది. ఇప్పుడు మూడో పీఆర్సీ అమలు ఆలస్యం అవుతుండగా మరోవైపు నిత్యావసర వస్తువులధరలు ఆకాశాన్ని అంటుతున్నాయి. పెరిగిన జీవన వ్యయానికి అనుగుణంగా మెరుగైనఫిట్‌మెంట్‌తో పీఆర్సీ అమలు చేయాలని ఉద్యోగులు కోరుతున్నారు. మూడేండ్లుగా పెండింగ్‌లో ఉన్న పీఆర్సీపై ప్రభుత్వం ఇకనైనా కాలపరిమితితో కూడిన నిర్ణయం ప్రకటించాలి. ఉద్యోగుల మరో ప్రధాన డిమాండ్ సీపీఎస్ రద్దు. దీనిని రద్దు చేస్తామని ఉద్యోగులకు ఇచ్చిన హామీపై ఇప్పటివరకు స్పష్టమైననిర్ణయం వెలువడలేదు. కనీసం ఈ అంశాన్ని పరిశీలించేందుకు కమిటీ ఏర్పాటు చేయకపోవడం ఉద్యోగుల్లో నిరాశకు కారణమవుతున్నది. సీపీఎస్ పరిధిలో ఉన్న ఉద్యోగుల సంఖ్య గణనీయంగా ఉన్నది. తమ భవిష్యత్ ఆర్థిక భద్రతపై ఆందోళన చెందుతున్నఉద్యోగులు సీపీఎస్‌ను రద్దుచేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలనికోరుతున్నారు. సీపీఎస్ రద్దు కోసం రాష్ట్రవ్యాప్తంగా ఉద్యోగులు ఇటీవల నిరసనలు చేపట్టారు. హైదరాబాద్‌లో సభ నిర్వహించేందుకు అనుమతి విషయంలో కూడా ఉద్యోగ సంఘాలున్యాయస్థానాన్ని ఆశ్రయించాల్సివచ్చిన పరిస్థితి ఏర్పడింది. ఇలాంటి పరిణామాలు సమస్య పరిష్కారానికి బదులు ఉద్యోగుల్లో మరింత అసంతృప్తిని పెంచుతాయి. జూలై 2023 నుంచి జూలై 2026వరకు పెండింగ్‌లో ఉన్న డీఏలను వెంటనే చెల్లించాలని ఉద్యోగులు డిమాండ్ చేస్తున్నారు. ఉద్యోగ సంఘాల లెక్కల ప్రకారం పెండింగ్ డీఏల కారణంగా ఒక్కో ఉద్యోగి ప్రతినెలా సుమారు రూ. 10వేల నుంచి రూ. 20వేల వరకు ఆర్థికంగా నష్టపోతున్న పరిస్థితి ఉన్నదని చెప్తున్నారు. జీతం నుంచి కోతలు విధించడంలో ప్రభుత్వం చూపుతున్న వేగం, ఉద్యోగులకు రావాల్సిన డీఏలు, పీఆర్సీ వంటి ఆర్థిక ప్రయోజనాల చెల్లింపులో ఎందుకు కనిపించడం లేదన్న ప్రశ్న ఉద్యోగుల్లో ఉత్పన్నమవుతున్నది. ఉద్యోగి జీతం నుంచి కోత విధించడం ప్రభుత్వ హక్కు అయితే, అతనికి రావాల్సిన డీఏ చెల్లించడం ప్రభుత్వ బాధ్యత. ఉద్యోగ విరమణ చేసిన ఉద్యోగుల కన్నీళ్లు ఎవరు తుడుస్తారు? ఉద్యోగ విరమణ చేసిన ఉద్యోగుల పరిస్థితి మరింత ఆందోళనకరంగా మారిందని ఉద్యోగ సంఘాలు చెప్తున్నాయి. 2024 మార్చి నుంచి 2026 జూలై వరకు ఉద్యోగ విరమణ చేసిన సుమారు 27,842 మంది ఉద్యోగులకు పెన్షన్ సంబంధిత బకాయిలు, గ్రాట్యుటీ, జీపీఎఫ్, ఎన్‌క్యాష్‌మెంట్ తదితర ప్రయోజనాలు పూర్తిగా అందక ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. పదవీ విరమణ అనంతరం రావాల్సిన డబ్బుల కోసం ఏండ్ల తరబడి ఎదురుచూడాల్సిన పరిస్థితి రావడం అత్యంత బాధాకరం. కొందరు న్యాయస్థానాలను ఆశ్రయించిన తర్వాతే తమకు రావాల్సిన ప్రయోజనాలు పొందుతున్నారని ఉద్యోగులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఉద్యోగ సంఘాలు చెప్తున్న లెక్కల ప్రకారం సుమారు రూ. 15 వేల కోట్ల బకాయిలను ఒకేసారి చెల్లించాలని డిమాండ్ చేస్తున్నప్పటికీ, గత మూడేండ్లలో సుమారు రూ. 6 వేల కోట్ల మేర మాత్రమే చెల్లింపులు జరిగాయి. ఇది కేవలం ఆర్థిక సమస్య కాదు. పదవీ విరమణ చేసిన ఉద్యోగుల జీవిత భద్రతకు సంబంధించిన విషయం. జీవితాంతం ప్రభుత్వానికి సేవ చేసిన తర్వాత తమకురావాల్సిన డబ్బుల కోసం పోరాడాల్సి రావడం కాంగ్రెస్‌అసమర్థ పాలనకు నిదర్శనం. ఉద్యోగులకు హెల్త్ కార్డులు, నగదు రహిత వైద్య సేవలు అందిస్తామని ప్రభుత్వం హామీ ఇచ్చింది. కానీ చాలాకాలం తర్వాత ఉద్యోగుల జీతాల నుంచి 1.5శాతం ఆరోగ్య పథకం పేరుతో కోత ప్రారంభించినప్పటికీ, అనేక సందర్భాల్లో నగదు రహిత వైద్య సేవలు అందుబాటులో లేకపోవడం వారిలో తీవ్ర ఆందోళన కలిగిస్తున్నది. ఆసుపత్రుల యాజమాన్యాలతో సమగ్రంగా చర్చించి, స్పష్టమైన విధివిధానాలు రూపొందించి, ఉద్యోగులకు నిరంతరాయంగా వైద్య సేవలు అందేలా చేయాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉన్నది.

# రాఖీ కట్టేందుకు వచ్చి కుమారుడిని కోల్పోయి..

### గోబర్ గ్యాస్ గుంతలో పడి రెండేళ్ల బాలుడి మృతి.

చిట్యాల,నల్లగొండ: ఆగస్టు 29(జ్యోతి ప్రభంజనం):రాఖీ పండుగ



సందర్భంగా సోదరుడి ఇంటికి వచ్చిన ఓ వివాహిత తన రెండేళ్ల కుమారుడిని కోల్పోయిన విషాద ఘటన చిట్యాల మండలంలో ఆలస్యంగా శనివారం వెలుగులోకి వచ్చింది. పోలీసుల వివరాల ప్రకారం.. బీహార్ రాష్ట్రానికి చెందిన కుమంతికుమారి తన భర్త అజయ్ పండిట్, కుమారుడు ఆర్యన్‌కుమార్ (2)తో కలిసి చిట్యాల మండలం ఏపూర్ గ్రామంలోని డీఈసీ పరిశ్రమలో పనిచేస్తున్న తన సోదరుడు రాజేష్‌కుమార్ ఇంటికి రాఖీ పండుగ కోసం మూడు రోజుల క్రితం వచ్చారు. ఈ క్రమంలో శుక్రవారం రాఖీ పండుగ రోజున ఉదయం ఆర్యన్‌కుమార్ ఆడుకునేందుకు ఇంటి నుంచి బయటకు వెళ్లాడు. కొద్దిసేపటి తర్వాత బాలుడు కనిపించకపోవడంతో కుటుంబసభ్యులు పరిసరాల్లో గాలించారు. ఆచూకీ లభించకపోవడంతో పరిశ్రమలోని సీసీ కెమెరాలను పరిశీలించగా బాలుడు పరిశ్రమ ప్రాంగణంలోని గోబర్ గ్యాస్ ఏర్పాటుకు తీసిన గుంతలో ప్రమాదవశాత్తు పడిపోయినట్లు గుర్తించారు. ఆ సమయంలో గుంత సమీపంలో ఎవరూ లేకపోవడంతో బాలుడు ఊపిరాడక మృతి చెందినట్లు గుర్తించారు. విషయం తెలుసుకున్న కుటుంబసభ్యులు కన్నీరుమున్నీరయ్యారు. మృతుడి తండ్రి అజయ్ పండిట్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు చిట్యాల ఎస్ఐ బి. వెంకట్‌రెడ్డి శనివారం తెలిపారు. నల్లగొండ ప్రభుత్వ ఆసుపత్రిలో పోస్టుమార్టం నిర్వహించిన అనంతరం మృతదేహాన్ని కుటుంబసభ్యులకు అప్పగించారు.

# కోటపాటి నంద కృష్ణా చారి జన్మదినం

హైదరాబాద్, జ్యోతి ప్రభంజనం, ఆగస్టు 29:అనాధలను,



అభాగ్యులను ఆదుకోవాలని డాక్టర్ కొండూరు హరినారాయణ రెడ్డి పేర్కొన్నారు. పినాకిని యూత్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ప్రముఖ వ్యాపారవేత్త కోటపాటి నంద కృష్ణా చారి జన్మదినోత్సవం సందర్భంగా అన్నదానం కార్యక్రమం శనివారం నెల్లూరు రూరల్ లోని తల్పగిరి కాలనీ లోని స్వర్ణదీపం చారిటబుల్ ట్రస్ట్ నందు ఘనంగా జరిగింది. ఈసందర్భగా నంద కృష్ణా చారి మాట్లాడుతూ అనాధలను, అభాగ్యులను ఆడుకోవాలని పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో రచయిత కె. మురళీమోహన్ రాజు, రఘునాథ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# చిట్యాలలో సెప్టెంబర్ 4న కృష్ణాష్టమి.. 6న బోనాల పండుగ.

### అఖిలపక్ష సమావేశంలో నిర్ణయం.. ప్రశాంత వాతావరణంలో వేడుకలు నిర్వహించుకోవాలని సూచన.

చిట్యాల,నల్లగొండ: ఆగస్టు 29(జ్యోతి ప్రభంజనం):చిట్యాల



మున్సిపాలిటీ పరిధిలో సెప్టెంబర్ 04న కృష్ణాష్టమి (ఉట్ల పండుగ), సెప్టెంబర్ 06న గ్రామదేవతల బోనాల పండుగను నిర్వహించాలని నిర్ణయించారు. ఈ మేరకు శనివారం చిట్యాల మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ చైర్‌పర్సన్ పందిరి గీతా రమేష్ అధ్యక్షతన నిర్వహించిన అఖిలపక్ష సమావేశంలో తీర్మానం చేశారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్‌పర్సన్ పందిరి గీతా రమేష్ మాట్లాడుతూ కృష్ణాష్టమి, బోనాల పండుగలను ప్రజలంతా భక్తిశ్రద్ధలతో, ప్రశాంత వాతావరణంలో నిర్వహించుకోవాలని సూచించారు. పండుగల సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ ఘటనలకు తావులేకుండా అన్ని వర్గాల ప్రజలు సమన్వయంతో వ్యవహరించాలని కోరారు. పట్టణంలో పండుగల నిర్వహణకు అవసరమైన ఏర్పాట్లపై సంబంధిత వర్గాలతో సమన్వయం చేసుకోవాలని సూచించారు. కృష్ణాష్టమి సందర్భంగా నిర్వహించే ఉట్ల పండుగను సంప్రదాయబద్ధంగా నిర్వహించడంతో పాటు, బోనాల పండుగను గ్రామదేవతలకు భక్తిశ్రద్ధలతో నిర్వహించేందుకు ఏర్పాట్లు చేయాలని సమావేశంలో చర్చించారు. పండుగల నిర్వహణలో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అవసరమైన చర్యలు తీసుకోవాలని నిర్ణయించారు. ఈ సమావేశంలో మున్సిపల్ వైస్ చైర్మన్ గుండెబోయిన శ్రీలక్ష్మి సైదులు, పట్టణ పురోహితుడు దౌలతాబాద్ వాసుదేవశర్మ, కౌన్సిలర్లు, అఖిలపక్ష నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఆసరా ఆన్లైన్ గడువును పొడిగించాలి

### – కార్పొరేటర్ మునిగడప పద్మ విజ్ఞప్తి

భద్రాద్రి కొత్తగూడెం(జ్యోతి ప్రభంజనం): రాష్ట్రవ్యాప్తంగా జరుగుతున్న ఆసరా పెన్షన్స్ ఆన్లైన్ గడువును రెండు వారాలకు పెంచాలని 16వ



డివిజన్ కార్పొరేటర్ మునిగడప పద్మ ఒక ప్రకటనలో ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈనెల ఆగస్టు 31తో ఆన్లైన్ గడువు ముగుస్తుండటంతో ఈ మధ్యలో చనిపోయిన వారి మరణ ధ్రువీకరణ పత్రము ఆదాయ ధ్రువీకరణ పత్రం తదితర పత్రాలనుసమకూర్చుకునే గడు లేక అర్హులైన వితంతు పెన్షన్ ఆశాభావులు మనో వేదనకు గురవుతున్నారని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం సానుకూలంగా స్పందించి ఈనెల 31గడువు తేదీని మరొక రెండు వారాలకు పెంచాలని ఆమె ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

# శ్వాస ఎలాంటిదో... మాతృ భాష అలాంటిది

### విశ్వశాంతి ఉన్నత పాఠశాలలో ఘనంగా తెలుగు భాషా దినోత్సవం .

గార్ల సృష్టిలోని చరా,చరా ప్రాణికోటికి ప్రాణాధారమైన శ్వాస ఎలాంటిదో, తమ మనోభావాలను ఇతరులకు తెలియజేసే మాతృభాష అలాంటిదని ప్రైవేటు విశ్వశాంతి ఉన్నత పాఠశాల ప్రిన్సిపాల్ పసుపులేటి రమేష్ పేర్కొన్నారు. ప్రతి ఏటా ఆగస్టు 29న తెలుగు భాష ప్రవీణులు గిడుగు వెంకట రామమూర్తి జయంతిని పురస్కరించుకొని నిర్వహించిన తెలుగు భాషా దినోత్సవం పదవ తరగతిలో సామర్థ్యాలతో సక్సెస్ సాధిస్తున్న స్థానిక పట్టణ కేంద్రంవిశ్వశాంతి ఉన్నత పాఠశాలలో యాజమా న్యం వడ్లమూడి దుర్గాప్రసాద్,బీరవెల్లి సంజీవరెడ్డి, లతో పాటుగా ఘనంగా నిర్వహించారు. మాతృభాష అనగా తల్లి మాటలాడు భాష యని స్థూలముగా చెప్పవచ్చు అన్నారు, శిశువులు ఏ భాష వాతావరణంలో పెరుగుతారో



ఆ భాష ఆ శిశువులకు సహజముగా అలబడుతుందని, అదియే వారి మాతృభాషగా పిలువబడుతుందన్నారు. అభివృద్ధికి ప్రభల సాధనమగు తమ మాతృభాషలో ఆదరాభిమానాలు తప్పనిసరిగా ఉండాలన్నారు. అందుకే జననీ “జన్మభూమిశ్చ స్వర్గాదపి గరీయసి” అన్న ఆర్యోక్తిని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. ఎన్ని భాషలు నేర్చునను మాతృభాష వలెనని శోభింపవు అన్నారు. తెలుగు భాష ప్రాచీనతను, గొప్పతనాన్ని భావితరాలకు అందించాలని, మాతృభాషపై మమకార పెంపకమే తెలుగు భాషా దినోత్సవ ఉద్దేశమని ప్రిన్సిపల్ పసుపులేటి రమేష్ వెల్లడించారు. 30% పిల్లలు తమ మాతృ భాషను నేర్చుకోవడం మానేస్తే ఆ భాష ఉనికి ప్రమాదంలో పడ్డట్లే అన్న యునెస్కో విషయాన్ని గుర్తు చేశారు. తూట శరీరాన్ని మాత్రమే వశపరచుకుంటుందని కానీ భాష మనిషిని, మనసును స్వాధీనం చేసుకుంటుందని, శ్వాసతో సమానమైన భాషను సంరక్షించుకోవాలన్నారు. భాషను బతికించిన శ్రామిక లోకం, తెలుగు భాష మాఘనం మా తెలంగాణ అని వివరించారు. ఈ కార్యక్రమంలో తెలుగు భాష ఉపాధ్యాయులు కల్తీ రామకృష్ణ గన్నెబోయిన సంధ్య లను శాలువాలతో సత్కరించారు.

# ప్రత్యేకమైన స్థానం

బాధ వచ్చినా, సంతోషం వచ్చినాగుర్తుకు వచ్చే మొట్టమొదటి పేరు నీవే,మనసులో మాట పంచుకోవాలనిపించినాగుర్తొచ్చే మొదటి వ్యక్తివి కూడా నువ్వే.నాకు ఎవరూ లేరని కాదు,చుట్టూ ఎంతోమంది



మనుషులున్నారు,కానీ నా మనసు వెతికే మనిషి నువ్వే,నా మాట వినాలని కోరుకునే మనసు నీవే.నా నవ్వుకు కారణం నీవైతే,నా కన్నీటికి ఓదార్పు కూడా నీవే,నా మౌనాన్ని అర్థం చేసుకునే వ్యక్తివి నువ్వే,నా మాటల్లోని భావాన్ని చదివేది నువ్వే.ప్రతి ఒక్కరికీ మన జీవితంలోఒక ప్రత్యేకమైన స్థానం ఉండదు,కొంతమంది పరిచయాలుగానే మిగిలిపోతారు,కొంతమంది జ్ఞాపకాలుగానే నిలిచిపోతారు.కానీ కొందరు మాత్రంమన హృదయంలో భాగమైపోతారు,వాళ్లతో మాట్లాడకపోయినామనసు మాత్రం వాళ్లనే పలకరిస్తుంది.అలాంటి ప్రత్యేకమైన స్థానమే నీది,అందుకే ప్రతి సందర్భంలో నీవే గుర్తొస్తావు,నాకు ఎవరూ లేరని కాదు?అందరికంటే నా మనసులోనీ స్థానం ప్రత్యేకమైనది కాబట్టే.రచన : కె.మురళీమోహన్ రాజు, నెల్లూరు.చరవాణి : 9866179385

# కార్మిక హక్కులను కాలరాస్తే, కాలగర్భంలో కలిసిపోక తప్పదు

**ఉద్యమించుదాం.. ప్రజా కార్మిక వ్యతిరేక విధానాలను తిప్పికొడదాం.**
**పురవీధుల్లో భారీ ప్రదర్శన ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాస్**

గార్ల ఉత్పత్తి కారకులైన శ్రామిక, కార్మిక హక్కులను కాల రాస్తే, కాలగర్భంలో కలిసిపోక తప్పదని ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి మేకల శ్రీనివాస్ హితవు పలికారు. శనివారం స్థానిక పట్టణ కేంద్రం వర్తక సంఘం భవనంలో ఏఐటియుసి జిల్లా అధ్యక్షులు బి అజయ్ సారధి, మండల కార్యదర్శి మేదరమెట్ల గిరి ప్రసాద్, వెలుగు శ్రవణ్ అధ్యక్షతన నిర్వహించిన ఆ సంఘం జిల్లా 3వ మహాసభలో ఆయన పాల్గొని ప్రసంగించారు. కేంద్ర బిజెపి ప్రభుత్వం కార్మికుల దశాబ్దాల పోరాటాల ద్వారా సాధించుకున్న హక్కులను నిర్వీర్యం చేస్తుందని ఆక్షేపించారు. 29 కేంద్ర కార్మిక చట్టాలను 4 లేబర్ కోడ్స్ ను ఏకీకృతం చేసిన కేంద్ర ప్రభుత్వం వాటిని 2025 నవంబర్ 21



నుంచి అమల్లోకి తెచ్చిందని, కార్మిక సంఘాల అభిప్రాయం ప్రకారం ఈ కోడ్స్ కార్మిక సమ్మె హక్కు ఉద్యోగ భద్రత సామూహిక చర్చల హక్కు పని పరిస్థితుల వంటి అంశాలపై ప్రతికూల ప్రభావం చూపే ప్రమాదం ఉందని ఆయన ఉద్ఘాటించారు. సిపిఐ జిల్లా కార్యదర్శి బి విజయసారథి మాట్లాడుతూ కేంద్ర బిజెపి ప్రభుత్వం కార్మికుల రైతుల పేదల ప్రయోజనాలకు వ్యతిరేకంగా విధానాలను అమలు




చేస్తుందని ఆయన ఆరోపించారు. కార్మిక వర్గం ఉమ్మడిగా ఉద్యమించి కార్మిక వ్యతిరేక విధానాలను తిప్పి కొట్టాలని ఆయన పిలుపునిచ్చారు. కనీస వేతనం ఉద్యోగ భద్రత సామాజిక భద్రత పెన్షన్ కార్మిక హక్కుల పరిరక్షణ కోసం ఏఐటీయూసీ ఆధ్వర్యంలో ఉద్యమాలను మరింత ఉధృతం చేస్తామన్నారు. పురవీధుల్లో వందలాది మంది కార్మికులు ప్రజలతో భారీ ప్రదర్శన నిర్వహించారు, తదుపరి అమరజీవి కామ్రేడ్ పోతుల నరసింహారావు ప్రాంగణంలో ఏఐటీయూసీ సీనియర్ నాయకులు ఓమా బిక్షపతి జెండాను ఎగరవేసి, ఏర్పాటుచేసిన అమరవీరుల స్థూపానికి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు కట్టెబోయిన శ్రీనివాస్ ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి ఆర్ నవీన్ మండల కార్యదర్శి జంపాల వెంకన్న ఏఐటీయూసీ మండల కార్యదర్శి జూ పార్టి జనార్ధన్ శ్రావణ్ రవి సిహెచ్ లక్ష్మి నరసమ్మ రాంపురం అన్నం శ్రీనివాస్ రావు పద్మ అబ్దుల్ రెహమాన్ బీటెక్ భూక్యా హరినాయక్ ఐలయ్య భీముడు వీరన్న శ్రీనాథ్ సందీప్ సారిక వెంకన్న శంకర్ రజని సౌమ్యశ్రీ తదితరులు పాల్గొన్నారు.

# మోరి కూలినా స్పందనేది?

**బైక్ పై వెళ్తే బెంబేలే త్తాల్సిందే**

చౌటుప్పల్, ఆగస్టు 29 చౌటుప్పల్ మున్సిపల్ కార్యాలయానికి వెళ్లే ప్రధాన మార్గంలో మోరి కూలిపోవడంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఇదే ప్రాంతంలో కూరగాయల మార్కెట్ కూడా ఉండటంతో నిత్యం ప్రజలు, వ్యాపారులు, ద్విచక్ర వాహనదారులు రాకపోకలు సాగిస్తుంటారు. మోరి కూలిపోవడంతో రహదారి కొంత భాగం దెబ్బతిని ప్రమాదకరంగా మారింది. ముఖ్యంగా ద్విచక్ర వాహనదారులు ఆ ప్రాంతం గుండా వెళ్లేటప్పుడు ఇబ్బందులు పడుతున్నారు. ఇప్పటికే పలుమార్లు ప్రమాదాలు చోటుచేసుకున్నాయని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. మార్కెట్‌కు వచ్చే ప్రజలు, వ్యాపారులు, వాహనదారుల భద్రతను దృష్టిలో ఉంచుకుని అధికారులు వెంటనే స్పందించి కూలిన



మోరిని మరమ్మతు చేసి, రహదారిని సురక్షితంగా మార్చాలని స్థానికులు కోరుతున్నారు. సమస్యను తక్షణమే పరిష్కరించకపోతే మరిన్ని ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

# నారాయణ హైస్కూల్‌లో ఘనంగా మేజర్ ధ్యాన్‌చంద్ జయంతి

చౌటుప్పల్, ఆగస్టు 29 యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ మండల పరిధిలో నారాయణ హైస్కూల్‌లో భారత హాకీ దిగ్గజం మేజర్ ధ్యాన్‌చంద్ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు జాతీయ క్రీడా దినోత్సవం ప్రాధాన్యతను వివరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ నవనీత మాట్లాడుతూ.. మేజర్ ధ్యాన్‌చంద్ 1905 ఆగస్టు 29న అలహాబాద్‌లో జన్మించారని తెలిపారు. ఆర్మీలో సైనికునిగా పనిచేస్తూనే తనకు లభించిన సమయాన్ని హాకీ సాధనకు కేటాయించారని చెప్పారు. 1926లో న్యూజిలాండ్ పర్యటనకు వెళ్లిన భారత ఆర్మీ హాకీ జట్టులో ఆయన ప్రతిభ చాటారని పేర్కొన్నారు. 1928లో జరిగిన ఒలింపిక్స్‌లో భారత జట్టు స్వర్ణ పతకం సాధించడంలో ధ్యాన్‌చంద్ కీలక పాత్ర పోషించారని, భారతదేశానికి తొలి ఒలింపిక్ స్వర్ణ పతకం అందించిన క్రీడా దిగ్గజాల్లో ఆయన ఒకరని తెలిపారు. ఆయన జన్మదినమైన ఆగస్టు 29ను భారత ప్రభుత్వం జాతీయ



క్రీడా దినోత్సవంగా నిర్వహిస్తోందని వివరించారు. ఈ సందర్భంగా విద్యార్థులు క్రీడల్లో పాల్గొని ఆరోగ్యకరమైన జీవనశైలిని అలవర్చుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో చాంప్స్ వైస్ ప్రిన్సిపాల్ క్రాంతి, ఈ-కిడ్స్ వైస్ ప్రిన్సిపాల్ మాధవి, హైస్కూల్ డీన్ వెంకన్న, ఏవో బాతరాజు వెంకటేశం తదితరులు పాల్గొన్నారు.

# వివాద రహిత భూములన్నింటికీ పట్టాదారు పాసు పుస్తకాలు అందించిన మంత్రులు..

**నూతనకల్‌లో 1061 మంది రైతులకు 1044 ఎకరాలకు పట్టాదారు పాసు పుస్తకాలను పంపిణీ..**
**మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి. కోమటిరెడ్డి వెంకటరెడ్డి..**

తుంగతుర్తి ఆగస్టు 29..తుంగతుర్తి నియోజకవర్గ పరిధిలోని నూతనకల్ మండలంలోరానున్న సంవత్సర కాలంలో రాష్ట్రవ్యాప్తంగా వివాదరహిత భూములన్నిటీని ప్రతి అంగుళాన్ని సర్వే చేసి భూ ఆసాములకు పట్టాలు ఇస్తామని రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్



రెడ్డి తుంగతుర్తి నియోజకవర్గం పరిధిలోని మద్దిరాల. నూతనకల్ మండల ప్రజలకు 70 సంవత్సరాల క్రితం ఉన్న భూమికి పట్టా పాస్ బుక్కులు ఇవ్వడానికి ఈరోజు నూతనకల్ మండలంలోని పేద ప్రజలకు ఎన్నో సంవత్సరాల కలను సహకారం చేయడానికి రావడం జరిగిందన్నారు. శనివారం అయన సూర్యాపేట జిల్లా, నూతనకల్ మండల కేంద్రంలో నూతనకల్, మద్దిరాల మండలాలకు సంబంధించి దశాబ్దాల తరబడి పెండింగ్ లో ఉన్న 15 గ్రామాల లోని 1061 మంది రైతులకు 1044 ఎకరాలకు పట్టాదారు పాసు పుస్తకాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా రైతులను ఉద్దేశించి మంత్రి మాట్లాడుతూ సాగు చేసుకుంటున్న భూములకు ఏళ్ళ తరబడిగా పట్టాలు లేక రైతులు పడుతున్న ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే భూ భారతి చట్టాన్ని తీసుకువచ్చిందని, దాని ద్వారా వివాద రహిత భూములన్నింటికీ పట్టాదారు పాసు పుస్తకాలు ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాలలో తాతలనాటి నుండి వస్తున్న భూ సమస్యలకు భూ భారతి ద్వారా పరిష్కారం చేస్తున్నామన్నారు. భూముల సమస్యలకు శాశ్వత పరిష్కారం దిశగా ప్రతి అంగుళం భూమిని అధికారులు సర్వే చేసి నిజమైన ఆసాములకు హక్కు పత్రాలు అందించేందుకు తమ ప్రభుత్వం చిత్తశుద్ధితో కృషి చేస్తున్నదని తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా ప్రతి జిల్లాలో మొదటి విడతన 70 గ్రామాలను ఎంపిక చేసుకొని సర్వే చేయించడం జరిగిందన్నారు. రాష్ట్రంలో పలుచోట్ల రెవెన్యూ, దేవాదాయ, అసైన్డ్ భూములు కబ్జాకు గురవుతుండడం తమ దృష్టికి వచ్చిందని, వీటిని అరికట్టేందుకు తాము కఠిన చర్యలు తీసుకుంటున్నామని, అందులో భాగంగానే రాష్ట్రవ్యాప్తంగా రానున్న సంవత్సరకాలంలో ప్రతి అంగుళాన్ని సర్వే చేస్తామని, వివాదారహిత భూములన్నింటికీ పట్టాదారు పాసుపుస్తకాలు ఇస్తామని పునరుద్ఘాటించారు. పంచాయతీలేని




భూములకు, భూములున్న ఆసాములు అందరికీ పట్టాలిస్తామన్నారు. గత ప్రభుత్వం 8లక్షల ఇరవై ఒక్క వేల కోట్ల అప్పును తమ ప్రభుత్వం పైమోపినప్పటికీ తల తాకట్టు పెట్టైనా అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు అపకూడదన్నదే తమ ఉద్దేశమని, సంక్షేమ కార్యక్రమాలు కుంటు పడకుండా తమ ప్రభుత్వం అమలు చేస్తున్నదని, అందులో భాగంగానే రైతులకు కూడా న్యాయం చేయాలన్న సంకల్పంతో ముందుకు వెళుతున్నట్లు వెల్లడించారు. గత ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు పట్టాలు ఇవ్వలేదని, ఇప్పుడు మొసలి కన్నీరు కారుస్తున్నదని అన్నారు. గడచిన రెండున్నర సంవత్సరాలలో రాష్ట్రంలో మహిళలకు 63 వేల కోట్ల రూపాయల వడ్డీ లేని రుణాలు ఇచ్చామని, రానున్న రెండున్నర ఏళ్లలో కూడా అంతే రుణాలు ఇస్తామని ,200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్తు, మహిళలకు ఉచిత బస్సు, సన్నబియ్యం, రేషన్ కార్డులు పంపిణీ చేసిన ఘనత తమదేనని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఇందిరమ్మ ఇండ్ల పథకానికి జనం బ్రహ్మ రథం పడుతున్నారని, హైద్రాబాద్ లో కోట్ల రూపాయల విలువచేసే భూములలో ఇందిరమ్మ టవర్స్ నిర్మించి ఇస్తున్నామని తెలిపారు.

రాష్ట్రంలో ప్రతి నియోజకవర్గానికి మొదటి విడత,3500,రెండో విడత 2000 ఇందిరమ్మ ఇండ్లు ఇచ్చామని, మూడవ ,నాలుగో విడతల్లో కూడా ఇస్తామని, ప్రతి నియోజకవర్గంలో అర్హులైన పేదవారందరికీ ఇందిరమ్మ ఇండ్లు ఇస్తామని మంత్రి వెల్లడించారు .రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి మాట్లాడుతూ దశాబ్దాల రైతుల సమస్యలకు పరిష్కారం పట్టాలు ఇవ్వడమని అన్నారు. భూమికి హక్కు ఉంటే రైతుకుధైర్యం ఉంటుందని, రైతులకు రైతు భరోసా, రైతుబంధు, భీమా, ఇతర లబ్ధి చేకూరుతుందన్నారు. ఇందిరమ్మ ఇండ్లు దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా 5 లక్షల రూపాయలు ఇచ్చిన దాఖలాలు లేవని, రాష్ట్రవ్యాప్తంగా 36వేల కోట్ల రూపాయలతో హ్యం రోడ్లను నిర్మిస్తున్నామని, తుంగతుర్తి నియోజకవర్గానికి 100 కోట్ల రూపాయలతో రోడ్లు మంజూరు చేయడం జరిగిందని, మరో 200 కోట్ల రూపాయల ప్రతిపాదనలు ఉన్నాయని వెల్లడించారు. అలాగే సూర్యాపేట నియోజకవర్గంలోని అన్ని గ్రామాలకు డబుల్ రోడ్లను వేస్తామని తెలిపారు. ప్రజలకు సన్నబియ్యం, రైతు భరోసా, రైతుబంధు ఇస్తున్నామని, ఇందిరమ్మ ఇండ్లను ఎట్టి పరిస్థితులలో ఆపమని, గుడిసె ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇండ్లు ఇచ్చి గుడిశెలేని తెలంగాణగా మారుస్తామని అన్నారు. భువనగిరి పార్లమెంట్ సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ ప్రజా సమస్యలను పరిష్కరించడమే ప్రజాపాలన




అని, గత కొన్ని సంవత్సరాలుగా పరిష్కారం కానీ రైతుల సమస్యలు పట్టాల పంపిణీతో ఇప్పుడు పరిష్కారం అయ్యాయని, తమ ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డులు, సన్న బియ్యం, ఉచిత బస్సు వంటి అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నదని, ప్రజలు వీటన్నిటిని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామేలు మాట్లాడుతూ పొలాలను సాగు చేసుకుంటున్న రైతులకు హక్కులు లేనందువల్ల ఎన్నో బాధలకు గురయ్యారని, అలాంటి 60సంవత్సరాల సమస్య తీర్చినందుకు రెవెన్యూ మంత్రికి రాష్ట్ర ముఖ్యమంత్రి కి కృతజ్ఞతలు తెలిపారు. పట్టాల పంపిణీతో రైతులు వారి భూములకు హక్కుదారులు అయ్యారని, గతంలో కేంద్రంలో ఉన్న తమ ప్రభుత్వం 25 లక్షల ఎకరాల భూములకు పట్టాలు ఇచ్చిన ఘనత తమకే దక్కిందని, రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో కూడా హక్కు పత్రాలు ఇవ్వడం జరిగిందని, భూమి అనేది రైతుకు ఆత్మ గౌరవం అని ,భూమి హక్కు లేకుంటే గుర్తింపు ఉండదని అన్నారు. తుంగతుర్తి నియోజకవర్గంలో పెండింగ్లో ఉన్న రోడ్లను మంజూరు చేయాలని, తుంగతుర్తి నియోజకవర్గానికి అదనంగా ఇండ్లు మంజూరు చేయాలని మంత్రికి విజ్ఞప్తి చేశారు. జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవర్ మాట్లాడుతూ దేశంలో సీలింగ్ చట్టం వచ్చిన తర్వాత కూడా అంతకుముందు ఉన్న వివిధ కారణాలవల్ల పట్టాలు రాని వారు రైతుబంధు, రైతు బీమా, రైతు భరోసా, రుణాలు, విత్తనాలు వంటివి రాక అనేక ఇబ్బందులు పడ్డారని, వీటన్నిటిని దృష్టిలో ఉంచుకొని వీటి పరిష్కారానికై రాష్ట్ర ప్రభుత్వం భూ భారతి చట్టాన్ని తీసుకువచ్చిందని, ఇందులో భాగంగా నూతనకల్ మద్దిరాల మండలాలలోని 15 గ్రామాలలో 3000ఎకరాలకు పైగా భూములన్ని సర్వే చేసి పరిశీలించి రైతుల పొలాల వద్దకు వెళ్లి వారికి నోటీసులు ఇచ్చిన పిదప ముసాయిదా అర్హుల జాబితాను ప్రకటించడం జరిగిందని సాగు చేసుకుంటున్న రైతులకు పట్టాలు ఇవ్వడం జరుగుతున్నదని, ఈ రెండు మండలాలలో 1060 మంది రైతులకు 1044ఎకరాలకు పట్టాల పంపిణీ చేస్తున్నట్లు వెల్లడించారు. వీటితోపాటు భూభారతి కింద రైతులకు పట్టాదారు పాసుపుస్తకాలు కూడా ఇస్తున్నామని, ఖాతాలు లేని వారికి కూడా కొత్తగా ఖాతాలు ఇస్తున్నట్టు వెల్లడించారు. రాష్ట్ర రెవెన్యూ,సిసి ఎల్ ఏ సెక్రటరీ లోకేష్ కుమార్, ల్యాండ్ సర్వీస్ సెటిల్మెంట్ కమిషనర్ రాజీవ్ గాంధీ హనుమంతు, అడిషనల్ కలెక్టర్ హరి సింగ్ ,ఆర్డీవోలు, తహసిల్దారులు, రైతు కమిషన్ సభ్యులు చెవిటి వెంకన్న, మార్కెట్ కమిటీ చైర్మన్లు, వివిధ మండలాల ప్రజాప్రతినిధులు, తదితరులు ఉన్నారు.

# కష్టకాలంలో బాసటగా నిలిచిన అక్షర నేస్తాలు

**జెడ్ పి హెచ్ ఎస్ నార్కట్‌పల్లి 2005 బ్యాచ్ పూర్వ విద్యార్థుల మానవత్వం**

నల్గొండ,జ్యోతి ప్రభంజనం, ప్రతినిధి, ఆగస్టు 29:చదువుకునే రోజుల్లో ఏర్పడిన స్నేహబంధం కాలం గడిచినా చెదరిపోదని జడ్పీహెచ్ఎస్ నార్కట్‌పల్లి 2005 పదో తరగతి బ్యాచ్ పూర్వ విద్యార్థులు నిరూపించారు. ఇటీవల భర్తను కోల్పోయి తీవ్ర విషాదంలో ఉన్న తమ సహచర విద్యార్థిని శ్రీమతి పర్రేపాటి కల్పన కుటుంబానికి ఆర్థిక సాయం అందించి అండగా నిలిచారు.ఒకే తరగతి గదిలో, ఒకే బెంచీలపై కూర్చొని విద్యనభ్యసించిన స్నేహితులంతా కష్టసమయంలో తమ సహచరురాలికి తోడుగా నిలవాలని నిర్ణయించుకున్నారు. ఈ మేరకు మిత్రులందరూ కలిసి రూ.20 వేల ఆర్థిక సాయాన్ని సేకరించి కల్పన కుటుంబానికి అందజేశారు.ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులు మాట్లాడుతూ.. కష్టకాలంలో మిత్రులకు అండగా నిలవడం తమ బాధ్యతగా భావిస్తున్నామని తెలిపారు. తమ మిత్రురాలు ధైర్యంగా ముందుకు



సాగాలని, కుటుంబానికి తమ వంతు సహకారం ఎల్లప్పుడూ ఉ ంటుందని భరోసా ఇచ్చారు.చదువుకున్న పాఠశాలను, కలిసి గడిపిన బాల్య స్నేహాన్ని మరువకుండా ఆపదలో ఉన్న సహచరురాలికి అండగా నిలిచిన 2005 బ్యాచ్ పూర్వ విద్యార్థుల ఐక్యత, మానవత్వం పలువురి ప్రశంసలు అందుకుంది.

# అర్థం కానిది జీవితం



అర్థం అయ్యేలోపు దూరమయ్యేది కల,
అర్థం అయినా ఒప్పుకోలేనిది వాస్తవం.
అర్థం అయ్యేకొద్దీ దగ్గరయ్యేది స్నేహం,
అర్థం తెలిసినా కొత్త అర్థం వెతికేది ప్రేమ.
అర్థం కాని మాటల్లో ఎన్నో భావాలుంటాయి,
అర్థం కాని మౌనంలో ఎన్నో సమాధానాలుంటాయి.
నిన్ను నువ్వు తెలుసుకునేలోపే కాలం మారిపోతుంది,
కాలాన్ని అర్థం చేసుకునేలోపే జీవితం జారిపోతుంది.
కావాలని కోరుకున్నది ఎందుకో దూరమవుతుంది,
వద్దనుకున్నది ఎందుకో మనసుకు దగ్గరవుతుంది.
నమ్మిన మనుషులే కొన్నిసార్లు మోసం చేస్తారు,
మోసం చేసినవాళ్లే జీవిత పాఠాలు నేర్పుతారు.
ఓటమి ఎందుకు వచ్చిందో అప్పటికి అర్థం కాదు,
ఆ ఓటమి విలువ గెలిచిన రోజున తెలుస్తుంది.
కన్నీటి వెనుక దాగిన కారణం వెంటనే కనిపించదు,
ఆ కన్నీళ్లే మనిషిని బలంగా మార్చుతాయి.
కొన్ని బంధాలు ఎందుకు కలిశాయో తెలియదు,
కొన్ని బంధాలు ఎందుకు విడిపోయాయో అర్థం కాదు.
మనసు కోరిన దారిలో విధి నడవదు,
విధి చూపిన దారిలో మనసు నడవదు.
నిన్నటి బాధే ఈరోజు బలంగా మారుతుంది,
ఈరోజు అనుభవమే రేపటి జ్ఞానంగా నిలుస్తుంది.
అర్థం అయ్యేలోపు ఎన్నో ఋతువులు మారిపోతాయి,
అర్థం చేసుకునేలోపు ఎన్నో మనుషులు వెళ్లిపోతారు.
జీవితం ఒక ప్రశ్న అయితే కాలమే సమాధానం,
కానీ ఆ సమాధానం పూర్తిగా ఎప్పుడూ దొరకదు.
అర్థం అయినట్లు అనిపిస్తుంది కానీ...
ప్రతి మలుపులో కొత్త అర్థం వెతికిస్తుంది.
చివరి శ్వాస వరకు సాగేదే ఈ వెతుకులాట,
ఎంత తెలిసినా మిగిలిపోయేదే తెలియని నిజం.
అందుకే ఎన్ని పేజీలు చదివినా పూర్తికాని పుస్తకమే జీవితం,
అర్థం చేసుకుంటూ గడిపినా...
ఎప్పటికీ పూర్తిగా అర్థం కానిదే జీవితం!

రచన : రేవెల్లి పద్మ శివాని జూనియర్ కాలేజ్, హన్మకొండ.

# విద్యార్థి చదువుకు 'సర్వ్ ఫర్ నీడీ ఫౌండేషన్' చేయూత

**బొల్లం స్వరాజ్యలక్ష్మి జన్మదినం సందర్భంగా బీటెక్ విద్యార్థికి రూ.15 వేల ఆర్థిక సహాయం**

హైదరాబాద్, జ్యోతి ప్రభంజనం, ప్రతినిధి, ఆగస్టు 29:ఆర్థిక



ఇబ్బందులు ఎదుర్కొంటున్న పేద, అవసరంలో ఉన్న కుటుంబాలకు అండగా నిలుస్తూ సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న సర్వ్ ఫర్ నీడీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మరో అభినందనీయమైన సేవా కార్యక్రమం జరిగింది. బొల్లం స్వరాజ్యలక్ష్మి జన్మదినాన్ని పురస్కరించుకుని బీటెక్ విద్యార్థి చదువుకు ఆర్థిక సహాయం అందించారు.బీటెక్ విద్యను అభ్యసిస్తున్న పి. నాగ సాయి మణికంఠ విద్యాభ్యాసానికి ఆర్థిక ఇబ్బందులు అడ్డంకిగా మారకూడదనే ఉద్దేశంతో డా. బొల్లం రాజేష్ రూ.15,000 ఆర్థిక సహాయాన్ని అందించారు. విద్యార్థి ఉన్నత విద్యను కొనసాగించి మంచి భవిష్యత్తును నిర్మించుకోవాలనే లక్ష్యంతో ఈ సహాయం చేసినట్లు తెలిపారు.ఈ సందర్భంగా సర్వ్ ఫర్ నీడీ ఫౌండేషన్ వ్యవస్థాపకులు ప్రవీణ్ మాట్లాడుతూ.. ఆర్థిక పరిస్థితుల కారణంగా ఏ ఒక్క విద్యార్థి కూడా చదువును మధ్యలోనే నిలిపివేయకూడదన్నదే తమ ఫౌండేషన్ ప్రధాన లక్ష్యమని అన్నారు. ప్రతిభ ఉన్నప్పటికీ ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న విద్యార్థులను గుర్తించి, వారి విద్యాభ్యాసానికి అవసరమైన సహాయాన్ని అందించేందుకు ఫౌండేషన్ నిరంతరం కృషి చేస్తోందని తెలిపారు.అవసరంలో ఉన్నవారికి చేయూతనివ్వడం, విద్యార్థుల భవిష్యత్తుకు అండగా నిలవడం మా ఫౌండేషన్ ప్రధాన ఉద్దేశం. ఒక విద్యార్థి చదువు కొనసాగితే అది ఒక్క కుటుంబానికే కాకుండా సమాజానికి కూడా ఉపయోగపడుతుందని ప్రవీణ్ పేర్కొన్నారు. బొల్లం స్వరాజ్యలక్ష్మి జన్మదినాన్ని కేవలం వేడుకగా కాకుండా ఓ విద్యార్థి భవిష్యత్తుకు ఉపయోగపడే విధంగా జరుపుకోవడం అభినందనీయమని పలువురు పేర్కొన్నారు. ఇలాంటి సేవా కార్యక్రమాలను మరింత విస్తరించి పేద విద్యార్థులకు విద్యా సహాయం, అవసరమైన వారికి ఆర్థిక చేయూత అందించేలా సర్వ్ ఫర్ నీడీ ఫౌండేషన్ మరింత ముందుకు సాగాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ ప్రతినిధులు, విద్యార్థి కుటుంబ సభ్యులు, తదితరులు పాల్గొని డా. బొల్లం రాజేష్, ఫౌండేషన్ వ్యవస్థాపకులు ప్రవీణ్‌కు కృతజ్ఞతలు తెలిపారు.

# నకిరేకల్ నియోజకవర్గ అధ్యక్షుడిగా ప్రశాంత్ గౌడ్.

**ఉద్యమకారుల సంక్షేమానికి కృషి చేస్తా ఉయ్యాల ప్రశాంత్ గౌడ్.**

చిట్యాల,నల్లగొండ: ఆగస్టు 29(జ్యోతి ప్రభంజనం): తెలంగాణ రాష్ట్ర మలిదశ ఉద్యమకారుల సంక్షేమ సంఘం నకిరేకల్ నియోజకవర్గ అధ్యక్షుడిగా చిట్యాల మండలం ఎలికట్టే గ్రామానికి చెందిన ఉయ్యాల ప్రశాంత్ గౌడ్ నియమితులయ్యారు. ఈ మేరకు ఆ సంఘం రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షుడు కూనూరు సంజయ్ దాస్ గౌడ్ శనివారం ప్రకటించారు.ఈ సందర్భంగా కూనూరు సంజయ్ దాస్ గౌడ్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధన కోసం సాగిన మలిదశ ఉద్యమంలో విద్యార్థులు, యువత కీలక పాత్ర పోషించారని అన్నారు. తెలంగాణ విద్యార్థి, యువజన ఉద్యమంలో ఉయ్యాల ప్రశాంత్ గౌడ్ చురుకైన పాత్ర పోషించారని, ఉద్యమ స్ఫూర్తిని ప్రజల్లోకి తీసుకెళ్లడంలో ఆయన చేసిన కృషి అభినందనీయమని పేర్కొన్నారు.రాష్ట్ర సాధన కోసం ఉద్యమించిన ఉద్యమకారుల సంక్షేమం, వారి సమస్యల పరిష్కారం కోసం ఒఓజూ నిరంతరం కృషి చేస్తుందని తెలిపారు. ఉద్యమకారులకు ప్రభుత్వం నుంచి అందాల్సిన గౌరవం, గుర్తింపు, సంక్షేమ పథకాలు అందేలా సంఘం తరఫున పోరాటం కొనసాగిస్తామని చెప్పారు.నకిరేకల్ నియోజకవర్గ పరిధిలోని ఉద్యమకారులను సంఘటితం చేసి, వారి సమస్యలను గుర్తించి ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లడంతో పాటు తెలంగాణ ఉద్యమ స్ఫూర్తిని భవిష్యత్ తరాలకు అందించేలా ప్రశాంత్ గౌడ్



పనిచేయాలని కూనూరు సంజయ్ దాస్ గౌడ్ ఆకాంక్షించారు.

# కాంగ్రెస్ ప్రభుత్వ తీరుకు నిరసనగా దివ్యాంగుల సమర శంఖారావం

ఎల్ బి నగర్, జ్యోతి ప్రభంజనం, ప్రతినిధి, ఆగస్టు 29:ఎల్బీనగర్ నియోజకవర్గంలో ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరికి నిరసనగా దివ్యాంగుల హక్కుల సాధన కోసం సమర శంఖారావం సభ నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మాజీ మంత్రులు హరీశ్ రావు, తలసాని శ్రీనివాస యాదవ్ , సబితా ఇంద్రా రెడ్డి, మంచిరెడ్డి కిషన్ రెడ్డి హాజరై కాంగ్రెస్ ప్రభుత్వ తీరుపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. పలువురు దివ్యాంగుల సంఘాల నాయకులు పాల్గొని తమ హక్కుల కోసం గళమెత్తారు.దివ్యాంగులను విస్మరించిన కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు దివ్యాంగులకు ఎన్నో హామీలు ఇచ్చిన కాంగ్రెస్ పార్టీ, అధికారంలోకి వచ్చిన తర్వాత వాటిని అమలు చేయకుండా దివ్యాంగులను మోసం చేసింది.రూ.6,000 దివ్యాంగుల పెన్షన్ ఇస్తామని హామీ ఇచ్చిన రేవంత్ రెడ్డి ప్రభుత్వం, ఆ హామీని ఎందుకు అమలు చేయడం లేదు? అని నాయకులు ప్రశ్నించారు.కేసీఆర్ బీఆర్ఎస్ ప్రభుత్వం దివ్యాంగుల సంక్షేమానికి అత్యంత ప్రాధాన్యత ఇచ్చింది. రూ.500గా ఉన్న దివ్యాంగుల పెన్షన్‌ను రూ.4,016కు పెంచింది. దివ్యాంగుల రిజర్వేషన్లను పెంచింది. దివ్యాంగుల హక్కుల చట్టాన్ని అమలు చేసి, వారి సంక్షేమం కోసం అనేక చర్యలు చేపట్టింది.కానీ కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రం హామీలు ఇవ్వడంలో ముందుండి, వాటిని అమలు చేయడంలో పూర్తిగా విఫలమైంది.రాష్ట్రంలోని 5 లక్షలకుపైగా ఉన్న దివ్యాంగులకు పెన్షన్ బకాయిలు పేరుకుపోయినా, వాటిని చెల్లించకుండా కాంగ్రెస్ ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తోందని నాయకులు మండిపడ్డారు. దివ్యాంగులకు రావాల్సిన పెన్షన్ బకాయిలను వెంటనే విడుదల



చేయాలని డిమాండ్ చేశారు.కాంగ్రెస్ ప్రభుత్వాన్ని నిలదీద్దాం!దివ్యాంగులకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలి.పెన్షన్ బకాయిలను తక్షణమే చెల్లించాలి.రూ.6,000 దివ్యాంగుల పెన్షన్ హామీని నెరవేర్చాలి.దివ్యాంగుల హక్కులను, ఆత్మగౌరవాన్ని కాపాడాలి.దివ్యాంగుల హక్కుల సాధన కోసం పోరాటం ఆగదు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేసే వరకు, దివ్యాంగులకు న్యాయం జరిగే వరకు ఈ సమర శంఖారావం కొనసాగుతూనే ఉంటుంది అని నాయకులు కాంగ్రెస్ ప్రభుత్వాన్ని తీవ్రంగా హెచ్చరించారు.

# గ్రీన్ గ్రోవ్ పాఠశాలలో ఘనంగా జాతీయ క్రీడా దినోత్సవం.

**క్రీడలతో క్రమశిక్షణ, పట్టుదల, ఆత్మవిశ్వాసం పెంపొందుతాయి.**

చిట్యాల,నల్లగొండ: ఆగస్టు 29(జ్యోతి ప్రభంజనం):చిట్యాల మున్సిపాలిటీ పరిధిలోని గ్రీన్ గ్రోవ్ పాఠశాలలో జాతీయ క్రీడా దినోత్సవాన్ని శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల డైరెక్టర్ జూలకంటి వేణుగోపాల్‌రెడ్డి హాకీ దిగ్గజం, భారత క్రీడా రంగానికి విశేష సేవలందించిన మేజర్ ధ్యాన్‌చంద్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళు లర్పించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ.. విద్యార్థుల శారీరక, మానసిక వికాసానికి క్రీడలు ఎంతో దోహదపడతాయని అన్నారు. క్రీడల ద్వారా విద్యార్థుల్లో క్రమశిక్షణ, పట్టుదల, సమయపాలన, నాయకత్వ లక్షణాలు, ఆత్మవిశ్వాసం పెంపొందుతాయని పేర్కొన్నారు. విద్యార్థులు చదువుతో పాటు క్రీడలకు కూడా సముచిత ప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు.మేజర్ ధ్యాన్‌చంద్ భారతదేశానికి క్రీడా రంగంలో విశిష్ట గుర్తింపు తీసుకువచ్చారని, ఆయన జీవితాన్ని



స్ఫూర్తిగా తీసుకొని విద్యార్థులు క్రీడల్లో రాణించాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో పాఠశాల ఏవో పోల గోవర్ధన్, ఉపాధ్యాయులు, సిబ్బంది, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

printed and published by **Rapolu Lingaswamy**,onbehalf of printed at **SMILYS ONLINE** 6-7-48, Vanasthali Puram Shoping Complex, Dist:Rangareddy,stete:Telangana **Editor: Rapolu Lingaswamy.pone:9908103501,** PRGI **NO:TGTEL/26/A6501 Email: rapolulingaswamy01@gmail.com**